ఎడిటోరియల్ డైరెక్టర్: విద్యాసాగర్ కాసోజు, సాగర్ బిజిలి
www.vasthavadarpanam.com

# వాస్తవ దర్పణం

తెలుగు దిన పత్రిక
ఎడిటర్: ఎండి. జక్రియా

సంపుటి : 12 | సంచిక: 337 | బుధవారం 28.01.2026

జిల్లాల వారీగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.

WANTED



తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వాస్తవ దర్పణం దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు,మండల రిపోర్టర్లను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

93 91 92 61 19




# పుర పోరుకు నగారా

## మోగిన మున్సిపల్ ఎన్నికల బాజా

- 116 మున్సిపాలిటీలు , 7 కార్పొరేషన్లకు ఎన్నికలు
- నేటి నుంచి రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన కోడ్!
- 28 నుంచి 30 వరకు నామినేషన్ల స్వీకరణ
- 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన
- ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణకు గడువు
- ఫిబ్రవరి 11న పోలింగ్.. 13న ఫలితాల ప్రకటన
- షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

2




పురపాలక, నగర పాలక, మహా నగర పాలక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, 13న ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. ఎక్కడైనా అవసరమైతే ఫిబ్రవరి 12న రీపోలింగ్ నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ చైర్మన్తో పాటు వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందన్నారు. అదే రోజున కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ల జరుగుతుందన్నారు.




# ఐదుగురు డీఎస్పీలు బదిలీ

- ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ

**వాస్తవ దర్పణం, తెలంగాణ బ్యూరో :**

తెలంగాణలో ఐదుగురు డీఎస్పీలు బదిలీ అయ్యారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే డీఎస్పీలకు స్థానచలనం కల్పిస్తూ డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ ఎస్టాబ్లిష్మెంట్ బోర్డు సిఫార్సుల మేరకు ఈ బదిలీలు చేపట్టినట్లు తెలిపారు. వెంటనే ఈ బదిలీలు అమల్లోకి వస్తాయన్న ఆయన బదిలీ అయిన వారు తక్షణమే విధుల నుంచి రిలీవ్ అయి కొత్త పోస్టింగ్ విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టీజీపీఏ స్టాండ్స్‌లో డీఎస్పీగా, ఇల్లందు ఎస్‌డీపీఓగా విధులు నిర్వహిస్తున్న సారంగపాణిని ఖమ్మం

మిగతా 3



## మేడారం జాతరను వైభవంగా జరుపుకోవాలి

- మన ఆత్మ గౌరవ ప్రతీకలు సమ్మక్క, సారలమ్మ
- ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీల జాతర మేడారం
- కోటిన్నరకుపైగా భక్తులు తరలి వచ్చే జాతర
- రూ.250 కోట్లతో ఆలయ ప్రాకారం విస్తరణ, అభివృద్ధి
- భక్తులకు ఇబ్బంది లేకుండా రోడ్లు, శాశ్వత వసతులు
- ఆదివాసీల సంప్రదాయాల పరిరక్షణ బాధ్యతగా తీసుకున్నం
- తల్లుల స్ఫూర్తితోనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు
- ప్రజలకు పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

3

మేడారం మహాజాతరను వైభవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మ గౌరవానికి ప్రతీకలుగా కొలిచే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం మహా జాతరను వైభవంగా జరుపుకోవాలని కోరారు.



## నేడు సారలమ్మ ఆగమనం

- కన్నెపల్లి నుంచి వెన్నెలమ్మ రాక
- నేటి నుంచి మేడారం మహాజాతర
- రేపు గద్దెకు చేరనున్న సారక్క
- నేడే కొలువు దీరనున్న పగిడిద్దరాజు, గోవిందరాజు
- వేడుకకు ఘనంగా ఏర్పాట్లు
- భారీగా పోలీసుల బందో బస్తు
- సారలమ్మకు వరం పట్టనున్న భక్తులు
- తడిబట్టలతో అమ్మను వేడుకొనున్న ఆడబిడ్డలు
- నాలుగు రోజుల పాటు పులకించనున్న వనం


2



# మొదటి దయ్యం సంతోష్ రావే

- గుంపు మేస్త్రికీ ప్రధాన గూఢచారి ఆయనే
- కేసీఆర్ తినే ఇడ్లి గురించీ రేవంత్‌కు చేరవేస్తడు
- కేసీఆర్కు ఉద్యమకారులను, అమరవీరుల
- కుటుంబాలను దూరం చేసిన దుర్మార్గుడు
- తన గూఢచారికి శిక్షపడకుండా రేవంత్ చూస్తడు
- పోలీసులు నిజాయితీగా ఉంటే సంతోష్‌కు శిక్ష ఖాయం
- ఆయనకు హరీశ్, కేటీఆర్ వత్తాసు ఎందుకో?
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ
- గంజాయి, డ్రగ్స్ ముఠాలకు గుణపాఠం చెప్పాలని పిలుపు

2



`కేసీఆర్ తినే ఇడ్లి సమాచారాన్ని కూడా రేవంత్ రెడ్డికి చేరేవేసే వ్యక్తే సంతోష్ రావు.. కేసీఆర్ కు ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను దూరం చేసిన దుర్మార్గుడు. నేను చెప్పిన దయ్యాల్లో మొదటి దెయ్యం సంతోష్ రావే. ఆయనకు హరీష్ రావు, కేటీఆర్ ఎందుకు వత్తాసు పలుకుతున్నారో అర్థం కావటం లేదు. తన గూఢచారికి శిక్షపడకుండా రేవంత్ రెడ్డి కాపాడుకునే పరిస్థితి ఉన్నది.పోలీసులు నిజాయితీగా పనిచేస్తే సంతోష్ రావుకు కచ్చితంగా శిక్ష పడుతుంది` - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

# సింగరేణి స్కామ్‌పై విచారణ జరపండి

## ఆరోపణలే కాదు.. ఆధారాలు బయటపెట్టినం

3

- కార్మికులు, ప్రజలు స్కాం గురించి తెలుసుకున్నరు
- వారి అటెన్షన్ డైవర్షన్ కోసం సిట్ పేరిట విచారణలు
- మేం అడిగే ప్రశ్నలకు సర్కార్ సమాధానం ఇస్తలేదు
- సైట్ విజిట్‌ను బీఆర్ఎస్ సర్కార్ అమలు చేయలే
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ బృందం



# 8 గంటలు సిట్ ఎంక్వైరీ

- ముగిసిన మాజీ ఎంపీ సంతోష్ విచారణ
- ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు
- ఇప్పటికే హరీశ్, కేటీఆర్‌ను విచారించిన సిట్
- దర్యాప్తులో మలుపులపై సర్వత్రా ఆసక్తి

2



వాస్తవ దర్పణం
తెలుగు దిన పత్రిక
www.vasthavadarpanam.com
బుధవారం 28.01.2026



# 8 గంటలు సిట్ ఎంక్వైరీ

- ముగిసిన మాజీ ఎంపీ సంతోష్ విచారణ
- ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు
- ఇప్పటికే హరీశ్, కేటీఆర్‌ను విచారించిన సిట్
- దర్యాప్తులో మలుపులపై సర్వత్రా ఆసక్తి

వాస్తవ దర్పణం, జనవరి 27 (స్టేట్ బ్యూరో హైదరాబాద్) :

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఎంపీ సంతోష్ రావు విచారణ ముగిసింది. జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో ఆయనను అధికారులు 8 గంటల పాటు విచారణ చేశారు. విచారణలో భాగంగా సంతోష్‌రావును పలు కీలక ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. ఇదే కేసులో ఇప్పటికే హరీశ్‌రావు, కేటీఆర్ లను సిట్ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్ రావు విచారణ 8 గంటల పాటు ఉత్కంఠ రేపింది. అంతకు ముందు ఈ కేసు విచారణలో భాగంగా మాజీ ఎంపీ సంతోష్‌రావుకు సిట్ నోటీసులు జారీ చేసింది. జనవరి 27 మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు రావాలని సంతోష్‌రావు కు ఆదేశాలు ఇచ్చింది. దాదాపు 8 గంటలకు పైగా విచారణ జరిగింది.

**ఆ నిర్ణయం ఎవరిది?**

ఇంటెలిజెన్స్ చీఫ్ గా ప్రభాకర్ రావు నియామకంపై నిర్ణయం ఎవరిదని సంతోష్ రావును సిట్ అధికారులు ప్రశ్నించినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి కొన్ని ఆధారాలు ముందు పెట్టి ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. ఇక ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే కేటీఆర్, హరీష్‌రావులను సిట్ అధికారులు విచారించిన విషయం తెలిసిందే.

**వరుస విచారణలు**

ఇక ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ బాధ్యతలను హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్‌కు అప్పగించిన విషయం తెలిసిందే. తాజాగా మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ లను విచారణ చేపట్టారు. ఇప్పుడు మాజీ ఎంపీ సంతోష్ రావు ను పిలవడంతో రాబోయే రోజుల్లో దర్యాప్తు ఎటువంటి మలుపు తిరుగుతుందో అన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది.



# నేడు సారలమ్మ ఆగమనం

- కన్నెపల్లి నుంచి వెన్నెలమ్మ రాక
- నేటి నుంచి మేడారం మహాజాతర
- రేపు గద్దెకు చేరనున్న సారక్క
- నేడే కొలువు దీరనున్న పగిడిద్దరాజు, గోవిందరాజు
- వేడుకకు ఘనంగా ఏర్పాట్లు
- భారీగా పోలీసుల బందో బస్తు
- సారలమ్మకు వరం పట్టనున్న భక్తులు
- తడిబట్టలతో అమ్మను వేడుకొనున్న ఆడబిడ్డలు
- నాలుగు రోజుల పాటు పులకించనున్న వనం

వాస్తవ దర్పణం, జనవరి 27 (స్టేట్ బ్యూరో హైదరాబాద్):

కోయజాతి కొంగుబంగారమైన మేడారం మహాజాతరకు సర్వం సిద్ధమైంది. బుధవారం నుంచి శనివారం వరకు నాలుగు రోజులపాటు ఆదివాసీ కోయ గిరిజన సమాజం తమ ఇలవేల్పులైన సమ్మక్కసారలమ్మలను కొలిచి మొక్కులు చెల్లించేందుకు మేడారం పయనం అవుతున్నది. ఆదివాసీలతో పోటీపడుతుతూ గిరిజనేతరులు లక్షలాదిగా మేడారానికి పోటెత్తుతున్నారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆదివాసీ గిరిజన జాతరగా వినుతికెక్కిన విషయం తెలిసిందే. బుధవారం సాయంత్రం మేడారానికి దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరంలోని కన్నెపల్లి గుడి నుంచి సారలమ్మ, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి గోవిందరాజు ఇలా ఈ నలుగురు ఆదివాసీ ఆరాధ్యులను వారి సంప్రదాయాలకు అనుగుణంగా కొలుస్తూ మేడారం గ్రామంలోని గద్దెల ప్రాంగణంలో ప్రతిష్ఠించటంతో మహాజాతర ప్రారంభానికి అంకురార్పణ జరుగుతుంది. ఆ తెల్లారి గురువారం (ఈనెల 29వ తేదీన) సాయంత్రం మేడారం గ్రామ సమీపంలోని చిలుకలగుట్ట నుంచి కుంకుమభరిణె రూపంలో సమ్మక్కను ఆదివాసీ సంప్రదాయాలకు అనుగుణంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మేడారంలోని గద్దెపై ప్రతిష్టిస్తారు. దీంతో మహాజాతర పరిపూర్ణం అవుతుంది. శుక్రవారం వనదేవతలైన సమ్మక్కసారలమ్మలను భక్తకోటి దర్శించుకుంటారు. భక్తుల దర్శనాల అనంతరం శనివారం సాయంత్రం జనదేవతలు వనప్రవేశం కావటంతో మహాజాతర పరిసమాప్తి అవుతుంది. ప్రతీరెండేండ్లకోసారి జరిగే ఈ మహాఘట్టాన్ని దర్శించుకోవటం కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ ప్రేమికులు, ఛత్తీస్‌గడ్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, జార్ఖండ్, ఉత్తరఖండ్‌తోపాటు ఈశాన్య రాష్ట్రాలు సహా దేశంలోని పలు రాష్ట్రాల నుంచి ఆదివాసీ గిరిజనులు ప్రత్యేకించి కోయసమూహం మేడారం మహాజాతరకు వచ్చి సమ్మక్కసారలమ్మలను దర్శించుకొని వెళతారు. మహాజాతర నిర్వహణ ఎలా ఉన్నా..ప్రభుత్వాలు సౌకర్యం కల్పించినా కల్పించకపోయినా భక్తులు ఎవరికివారుగా స్వచ్ఛంద ఏర్పాట్లు చేసుకోవటం ఆనవాయితీగా కొనసాగుతూనే ఉన్నది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం జాతర నిర్వహణ కోసం దాదాపు 42వేల మంది అధికారులు, సిబ్బందితో వినియోగిస్తున్నది. వీరితపాటు 2వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా సేవలు అందించేలా ఏర్పాట్లు చేశారు.

**ట్రాఫిక్ క్రమబద్ధీకరణే అసలు సవాల్**

మేడారం మహాజాతర నిర్వహణ జయాపజయాలను నిర్దేశించేది ట్రాఫిక్ నియంత్రణే. మేడారం చేరుకోవటానికి దారులెన్ని ఉన్నా హన్మకొండ జిల్లా ములుగు రోడ్ నుంచి ఏటూరునాగారం వయా తాడ్వాయి మార్గమే ప్రధానమైంది. ఈ మార్గంలో ఎక్కడ ఒక్క వాహనం ఆగినా వేలాది వందలాది ఆర్టీసీ బస్సులు, వేలాది ప్రయివేట్ వాహనాలు కిలోమీటర్ల కొద్దీ నిలిచిపోతాయి. శాఖల మధ్య సమన్వయలోపం, జిల్లాల మధ్య గెట్టు పంచాయతీల కారణంగా గతంలో గంటల కొద్దీ ట్రాఫిక్ జామై భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఎప్పుడూ నిర్వహించినట్టే ఈసారి కూడా ఆర్టీసీ 4వేల బస్సులను నడుపుతున్నది. మహాజాతర భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని 8 పరిపాలనా జోన్లుగా, 42 సెక్టర్లుగా విభజించారు. ఒకో జోన్‌కు జిల్లా స్థాయి అధికారి ఇన్‌చార్జీగా వేశారు. సెక్టార్‌కు మండల స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించారు. గద్దెల ప్రాంగణం, జంపన్నవాగు, ఆర్‌టీసీ బస్టాండ్, ఊరట్టం, నర్లాపూర్, పడిగాపూర్, ఎల్బాక, చింతల్ వంటి కీలక ప్రాంతాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు.

# పుర `పోరు`కు నగారా

- మోగిన మున్సిపల్ ఎన్నికల బాజా
- 116 మున్సిపాలిటీలు , 7 కార్పొరేషన్లకు ఎన్నికలు
- నేటి నుంచి రాష్ట్రంలో అమల్లోకి వచ్చిన కోడ్!
- 28 నుంచి 30 వరకు నామినేషన్ల స్వీకరణ
- 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన
- ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణకు గడువు
- ఫిబ్రవరి 11న పోలింగ్.. 13న ఫలితాల ప్రకటన
- షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

> పురపాలక, నగర పాలక, మహా నగర పాలక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, 13న ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. ఎక్కడైనా అవసరమైతే ఫిబ్రవరి 12న రీపోలింగ్ నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ చైర్మన్తో పాటు వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందన్నారు. అదే రోజున కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ల జరుగుతుందన్నారు.




వాస్తవ దర్పణం, జనవరి 27 (స్టేట్ బ్యూరో హైదరాబాద్) :

మున్సిపల్ ఎన్నికలకు నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ను విడుదల చేసింది. ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, 13న ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు నగరపాలక సంస్థలు, 116 పురపాలక సంఘాలకు ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ను విడుదల చేసింది. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. బుధవారం నుంచి ఈ నెల 28 నుంచి 30 వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు రాణి కుముదిని తెలిపారు. ఈ నెల 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన ఉంటుందని, ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణకు గడువు ఉంటుందన్నారు. రాష్ట్రంలో 52,43,000 మంది ఓటర్లు మున్సిపల్ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకున్నారని ఆమె చెప్పారు.

*తెలంగాణలో నేటి నుంచే ఎన్నికల కోడ్


తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ను ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఫిబ్రవరి 11న పోలింగ్ జరుగుతుందని.. అలాగే ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు అదే రోజు ఫలితాలు ఉంటాయని అన్నారు. మరోవైపు నేటి నుంచే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. నగదు రవాణాపై కఠిన నియమాలను అధికారులు రూపొందించారు. పోలీసులు నిఘా పెంచారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్రంలోని మొత్తం 116 మున్సిపాలిటీలు , 7 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఫిబ్రవరి 11న పోలింగ్ జరగుతుందని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఇక ఈ ఎన్నికల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 52.43 లక్షల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం.. రేపటి నుంచి ఈ నెల 30 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. అలాగే ఈ నెల 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఇక నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు ఉంది. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. రీ పోలింగ్ ఎక్కడైనా అవసరం ఉంటే ఫిబ్రవరి 12 న నిర్వహిస్తారు. ఇక ఫిబ్రవరి 13న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉంటుంది. అలాగే ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ఉంటుంది. అదేరోజు కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక కూడా జరగనుంది. ఇక ఈ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు ఉన్నారని వారంతా తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఈరోజు నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఏడీజీ మహేష్ భగవత్ తెలిపారు. ఈ మేరకు నగదు రవాణాపై పోలీసులు కఠిన నిబంధనలు విధించారు.. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వ్యక్తులు గరిష్టంగా రూ. 50,000 వరకు మాత్రమే నగదును వెంట తీసుకెళ్లాలి. రూ. 50,000 కంటే ఎక్కువ నగదు ఉంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలి. లేని పక్షంలో ఆ నగదును సీజ్ చేస్తారు. అయితే పోలీసులు నగదు లేదా ఇతర వస్తువులను సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా రిసీప్ట్ ఇస్తారు. దానిపైనే అప్పీల్ చేసుకునే వివరాలు కూడా ఉంటాయి.

# మొదటి దయ్యం సంతోష్ రావే

- గుంపు మేస్త్రికీ ప్రధాన గూఢచారి ఆయనే
- కేసీఆర్ తినే ఇడ్లి గురించీ రేవంత్‌కు చేరవేస్తడు
- కేసీఆర్కు ఉద్యమకారులను, అమరవీరుల
- కుటుంబాలను దూరం చేసిన దుర్మార్గుడు
- తన గూఢచారికి శిక్షపడకుండా రేవంత్ చూస్తడు
- పోలీసులు నిజాయితీగా ఉంటే సంతోష్‌కు శిక్ష ఖాయం
- ఆయనకు హరీశ్, కేటీఆర్ వత్తాసు ఎందుకో?
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ
- గంజాయి, డ్రగ్స్ ముఠాలకు గుణపాఠం చెప్పాలని పిలుపు

> `కేసీఆర్ తినే ఇడ్లి సమాచారాన్ని కూడా రేవంత్ రెడ్డికి చేరేవేసే వ్యక్తే సంతోష్ రావు.. కేసీఆర్ కు ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను దూరం చేసిన దుర్మార్గుడు. నేను చెప్పిన దయ్యాల్లో మొదటి దెయ్యం సంతోష్ రావే. ఆయనకు హరీష్ రావు, కేటీఆర్ ఎందుకు వత్తాసు పలుకుతున్నారో అర్థం కావటం లేదు. తన గూఢచారికి శిక్షపడకుండా రేవంత్ రెడ్డి కాపాడుకునే పరిస్థితి ఉన్నది. పోలీసులు నిజాయితీగా పనిచేస్తే సంతోష్ రావుకు కచ్చితంగా శిక్ష పడుతుంది` - తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత





వాస్తవ దర్పణం, జనవరి 27 (స్టేట్ బ్యూరో హైదరాబాద్) :

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు దూరం కావటానికి కారణం సంతోష్ రావే కారణమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. గద్దర్ లాంటి నాయకులు గంటలు గంటలు గేట్ బయట వేచి చూడటం, ఈటల లాంటి వారు బయటకు రావటానికి కూడా ఈ సంతోష్ రావే కారణమని తెలిపారు. కేసీఆర్ గారు ఫార్మ్ హౌస్ లో సగం ఇడ్లి తిన్నారా? పూర్తిగా ఇడ్లి తిన్నారా? అన్న సమాచారాన్ని కూడా గుంపు మేస్త్రీకి చేరవేసేది సంతోష్ రావేనని చెప్పారు. నిజామాబాద్ లో గంజాయి ముఠా దాడిలో తీవ్రంగా గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను, ఆమె కుటుంబ సభ్యులను హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో మంగళవారం కవిత పరామర్శించారు. సౌమ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ. ఆ తర్వాత మీడియాతో కవిత మాట్లాడుతూ సంతోష్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. `గుంపుమేస్త్రీకి ప్రధాన గూఢచారి సంతోష్ రావు. అందుకే ఆ గూఢచారిని శిక్షిస్తాడని నేను నమ్మటం లేదు. సంతోష్ రావును సిట్ పిలవటం మంచిదే. కానీ ఆయనకు శిక్ష పడటం అనుమానమే. ఇటువంటి దుర్మార్గుడికి కేటీఆర్ గారు, హరీష్ రావు గారు ఎందుకు వత్తాసు పలుకుతున్నారో అర్థం కావటం లేదు.

నిజంగా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతే కచ్చితంగా ఈ దుర్మార్గుడికి శిక్ష పడుతుంది. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పోలీసులు తమ పని తాము చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నా. ఒక్కోసారి మన నీడ కూడా మన కళ్లను కప్పే పరిస్థితి వస్తుంది. ఉద్యమకారులను కేసీఆర్ గారికి దూరం చేసిన పాపం కచ్చితంగా ఈ దుర్మార్గుడికి తగులుతుంది` అని కవిత మండిపడ్డారు.

**సౌమ్య కుటుంబానికి పరామర్శ**

- నిజామాబాద్ కు చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబాన్నికవిత పరామర్శించారు. `ఆమె పరిస్థితి కొంచెం క్రిటికల్ గా ఉన్నప్పటికీ కాస్త ఇంప్రూమెంట్ ఉంది. ఒక ఎక్సైజ్ కానిస్టేబుల్ ను చంపే ధైర్యం గంజాయి బ్యాచ్ చేసిందంటే ప్రభుత్వం అంటే వారికి ఏ మాత్రం భయం లేదని స్పష్టమవుతోంది. డ్రగ్స్, గంజాయి ఫ్రీ చేస్తామని ఈ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ దురదుష్టమేమిటంటే గ్రామాల్లో కూడా ఫ్రీ గా గంజాయి, డ్రగ్స్ దొరికే పరిస్థితి వచ్చింది. స్కూల్ లోకి కూడా గంజాయి, డ్రగ్స్ తీసుకొచ్చి పిల్లలను పాడు చేస్తున్నారు.
- దీని కారణంగా మా ఆడవాళ్లే బాధితులుగా మారే పరిస్థితి ఉంటుంది. గృహహింస ఘటనలు జరగటానికి డ్రగ్స్, గంజాయి కారణమవుతోంది.
- ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మత్తు వదిలి డ్రగ్స్, గంజాయి మాఫియా పై వారి ప్రతాపం చూపాలి. అదే విధంగా ఎక్సైజ్, ఫారెస్ట్ సిబ్బందికి వెపన్స్ ఇవ్వాలి. వాళ్లకు ట్రైనింగ్ లో గన్ ఫైరింగ్ ఉంటుంది. కానీ వెపన్స్ ఇవ్వటం లేదు. వారి వద్ద వెపన్స్ ఉంటే గంజాయి, డ్రగ్స్ మాఫియాకు కాస్త భయం ఉంటుంది. డ్రగ్స్, గంజాయి మహమ్మరిని తరిమికొట్టేందుకు జాగృతి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిస్తున్నా.
- డ్రగ్స్, గంజాయి ముఠాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. సౌమ్య గారి కుటుంబానికి జాగృతి తరఫున అండగా ఉంటాం` అని తెలిపారు.

**చిన్నారికి ధైర్యం చెప్పిన కవిత**

సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన ఏక్తాపూర్ పండిత్ పార్వతమ్మ దంపతుల కుమారుడు శివానంద్ (17 ఏళ్లు) గుండెకు సంబంధించిన సమస్యతో బాధ పడుతుండగా చిన్నారికి ఆపరేషన్ కోసం అతడి తల్లిదండ్రులు కవితను సంప్రదించారు.. ఆమె చొరవ తీసుకుని నిమ్స్ ఆసుపత్రి లో 2025 డిసెంబర్ 17న ఆపరేషన్ చేయించారు.. ఆ తర్వాత కోలుకున్న శివానంద్ తన తల్లిదండ్రులతో కలిసి మంగళవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత గారిని కలిశారు. ఈ సందర్భంగా చిన్నారిని పరామర్శించిన కవిత గారు త్వరలోనే పూర్తి స్థాయిలో కోలుకొని చదువు కొనసాగించాలని సూచించారు.. ధైర్యంగా ఉండాలని తెలిపారు.. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు

వాస్తవ దర్పణం
తెలుగు దిన పత్రిక

# ఐదుగురు డీఎస్పీలు బదిలీ

తరువాయి భాగం




జిల్లా వైరా ఏసీపీగా బదిలీ చేశారు. దీంతో ఆయన ఇల్లందు ఎస్‌డీపీఓ పోస్టింగ్ రద్దయ్యింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీలో డీఎస్పీగా ఉన్న పద్మనాభుల శ్రీనివాస్ ను వైరా ఏసీపీ పోస్టు నుంచి తొలగించి, జీహెచ్ఎంసీ అదనపు ఎస్పీ ఖాళీ పోస్టులోనే కొనసాగించాలని నిర్ణయించారు. ఇంటెలిజెన్స్ విభాగంలో డీఎస్పీగా ఉన్న వెంకన్న బాబును ఇల్లందు ఎస్‌డీపీఓగా నియమించారు. సైబరాబాద్‌లో ఏసీపీ (ఎస్‌బీ)గా పనిచేస్తున్న ప్రకాశ్‌ను నిజామాబాద్ (టీ) ఏసీపీగా బదిలీ చేశారు. నిజామాబాద్ (టీ) ఏసీపీగా ఉన్న ఎల్ఆర్ వెంకట్ రెడ్డిని హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. వీరంతా విధుల్లో చేరిన తర్వాత సీటీసీ నివేదికలు సమర్పించాలని సూచించారు.



# అక్రెడిటేషన్ల జీవోను సమూలంగా సవరించాలి

- ప్రెస్' స్టిక్కర్ నిబంధన తొలగించండి
- ని, స్పెషల్ కమీషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

వాస్తవ దర్పణం, హైదరాబాద్:

మీడియా అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంకలకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కోకన్వీనర్లు తన్నీరు శ్రీనివాస్, కుడుతాడు బాపురావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవి కుమార్, నాయకులు శ్రీధర్, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, సమాచార భవన్ లో కమీషనర్ ప్రియాంక ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవో 252 సవరణ సమూలంగా జరగలేదని, మరోసారి జీవోను పున:సమీక్షించి సవరించాలని వారు కోరారు. జీవో సవరణలో కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు న్యాయం జరగడం లేదని, గతంలో కేబుల్ ఛానల్స్ కు ఐఅండ్ పీఆర్ ద్వారా 12 రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కార్డులు, నాలుగు జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేవారని, ఈ విషయాన్ని తాము పలు తమరి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ, సవరించిన జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం బాధాకరమని అన్నారు. యూనియన్ గా తమ అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని, అదే విధంగా ఎంపానల్మెంట్ లేని చిన్న, మధ్య తరహా పత్రికలకు గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చినట్లు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, అదే విధంగా రెగ్యులర్ గా నడుస్తున్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని వారు మంత్రిని, కమీషనర్ ను కోరారు.

'ప్రెస్'స్టిక్కర్ నిబంధన తొలగించాలి

అక్రెడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలకు 'ప్రెస్' అని రాసుకోవాలంటూ జారీ చేసిన సర్క్యులర్ ను రద్దు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కోరారు. ఈ మేరకు ఆయన, పలువురు ఫెడరేషన్ నాయకులు మంగళవారం సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సర్క్యులర్... జర్నలిస్టులను, జర్నలిజం వృత్తిని అవమానించేదిగా ఉందని, జర్నలిస్టులకు కేవలం సంక్షేమ పథకాల కోసం గుర్తింపు కార్డుగా ఇచ్చే అక్రెడిటేషన్ కార్డును జర్నలిస్టుగా గుర్తించేందుకు ప్రామాణికం చేయడం తగదని, అక్రెడిటేషన్ కార్డు ఉన్న వారే తమ వాహనాలకు "ప్రెస్"అని రాసుకోవాలనే నిబంధన సరైంది కాదని, ఈ సర్క్యులర్ నిబంధన ఇటు జర్నలిస్టుల సమాజానికి, అటు జర్నలిజం వృత్తి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని మామిడి సోమయ్య కమీషనర్ తో అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రెడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టులు కాదని, అక్రెడిటేషన్ కార్డు లేని జర్నలిస్టులు చాలా మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల మంది జర్నలిస్టులు వుండగా, వీరిలో సగం మందికి మాత్రమే ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డులు ఇస్తున్నదని, మిగతా సగం మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆర్ ఎన్ ఐ (ప్రస్తుత పీ ఆర్ జీఐ) రిజిస్ట్రేషన్ పొందిన మీడియా సంస్థలు గుర్తింపు కార్డులతో పని చేస్తున్నారని అన్నారు.

ఎంపానల్మెంట్ లేని మీడియా సంస్థల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఉండవని, అంత మాత్రాన ఆ జర్నలిస్టులను జర్నలిస్టులే కాదనే విధంగా తమ వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ పెట్టుకోవద్దంటూ ప్రభుత్వం నిబంధనలు విధించడం సరైంది కాదని అన్నారు. సమాజంలో నకిలీ జర్నలిస్టులను కట్టడి చేయడానికి అనేక మార్గాలున్నాయని, ప్రత్యేక రూల్స్ ద్వారా నియంత్రించవచ్చని, అలాంటి చర్యలకు తామేమీ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో అసలైన జర్నలిస్టులను అవమానించడం, అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే అక్రెడిటేషన్ కార్డు లేని అనేక మంది జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో తమరు జారీ చేసిన సర్క్యులర్ "మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు"గా అంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సర్క్యులర్ నిబంధన ను వెంటనే ఉపసంహరించాలని మామిడి సోమయ్య కోరారు. దీనిపై పునరాలోచన చేస్తామని, రవాణాశాఖ అధికారులతో చర్చిస్తానని కమీషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు.







# సింగరేణి స్కామ్‌పై విచారణ జరపండి

- ఆరోపణలే కాదు.. ఆధారాలు బయటపెట్టినం
- కార్మికులు, ప్రజలు స్కాం గురించి తెలుసుకున్నరు
- వారి అటెన్షన్ డైవర్షన్ కోసం సిట్ పేరిట విచారణలు
- మేం అడిగే ప్రశ్నలకు సర్కార్ సమాధానం ఇస్తలేదు
- సైట్ విజిట్‌ను బీఆర్ఎస్ సర్కార్ అమలు చేయలే
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ బృందం

వాస్తవ దర్పణం, జనవరి 27 (స్టేట్ బ్యూరో హైదరాబాద్) :



సింగరేణి కుంభకోణంపై బీఆర్ఎస్ బృందం బుధవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న అవినీతి, సింగరేణిలో జరుగుతున్న దోపిడీ విషయంలో సవివరంగా విజ్ఞాపన పత్రాన్ని నేతలు అందజేశారు. అనంతరం కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. తమ పార్టీ తరపున శాసనమండలి సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకుల బృందం అందరం కూడా కలిసి గవర్నర్ కు ఒక వివరమైన విజ్ఞాపన పత్రాన్ని అందించామని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, ముఖ్యంగా సింగరేణిలో జరుగుతున్న దోపిడీ విషయంలో వారికి అందజేయడం జరిగిందని, సింగరేణిలో అవినీతి జరుగుతున్నదని ఆధారాలతో సహా మా శాసనసభాపక్ష ఉపనాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు పత్రికా సమావేశం పెట్టి, ఆధారాలతో సహా బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో వణుకు మొదలైందన్నారు.

పాలకుల గుండెల్లో రైళ్లు..

మీడియా సహకారంతో కుంభకోణాన్ని పూర్తిస్థాయిలో బట్టబయలు చేసేసరికి పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని విమర్శించారు. కేవలం మాట్లాడటమే కాదని, ఆధారాలతో సహా మరి ఈరోజు పూర్తిస్థాయిలో ఈ కుంభకోణాన్ని బట్టబయలు చేశామని స్పష్టం చేశారు. దాన్ని డైవర్ట్ చేయడానికి, ప్రజల అటెన్షన్ ని, దృష్టి మళ్లించడానికి, విచారణ పేరిట ఇవాళ ఒకరి తర్వాత ఒకరిని పిలుస్తున్నారని విమర్శించారు. ఈ కుంభకోణాన్ని, రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా సింగరేణి ప్రాంతంలో ఉండే మా కార్మిక సోదరులు కూడా అర్థం చేసుకుంటే.. చాలా స్పష్టంగా ఆధారాలతో సహా తాము బయటపెట్టిన తర్వాత, ముఖ్యంగా మేము లేవనెత్తిన కొన్ని ప్రశ్నల విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఒక్క సమాధానం కూడా రావడం లేదన్నారు. ఈ విషయంలోస్పందించాల్సిన ముఖ్యమంత్రి గారేమో అప్పుడప్పుడు ఫుట్ బాల్ ఆడుతున్నాడు సింగరేణితో... ఇవాళ విదేశాల్లో తిరుగుతూ ఏదో పాఠాలు నేర్చుకుంటున్నా అంటూ ఫోజులు కొడతా ఉన్నడు అంటూ ధ్వజమెత్తారు. రూ.10కోట్ల సింగరేణి నిధులు, సంస్థకు సంబంధించిన నిధులు దుర్వినియోగం చేసి, మీరు ఫుట్ బాల్ ఆటకి వినియోగించారని.. ఈ రాష్ట్ర ప్రజలతో ఎలాగూ ఫుట్ బాల్ ఆడుతున్నారని.. కానీ సింగరేణి సంస్థతో కూడా ఫుట్ బాల్ ఆడుతూ రూ.10కోట్లు దుర్వినియోగం చేసి ఈరోజు ఆ సంస్థకి తీరని అన్యాయం చేసిండు రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు.

మా ప్రశ్నలకు సమాధానమేది?

గతంలో ఎన్నడూ లేని విధంగా ఇది ఎందుకు పెట్టారంటే ఇంతవరకు సమాధానం లేదని, భారతదేశంలో ఎక్కడ ఏ కోల్ గనిలో లేని, ఏ బొగ్గు గనిలో లేని నిబంధన ఇక్కడనే ఎందుకు పెట్టినారు అంటే ఇంతవరకు సమాధానం రాదని విమర్శించారు. నిజంగానే 2018 నుంచి 2024 వరకు ఈ నిబంధన గనుక కేంద్ర ప్రభుత్వం ఒకవేళ సిఫారసు చేసి ఉంటే.. ఆ రోజున్న బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదని గుర్తు చేశారు. అన్ని టెండర్లను కూడా ట్రాన్స్పరెంట్‌గా ఆనాడు తాము పిలిచామని, అందుకే ఆరోజు అన్ని మైనస్ టెండర్లు వచ్చాయని తెలిపారు. ఎస్టిమేటెడ్ కాస్ట్ కంటే తక్కువ ఖర్చుకే సింగరేణికి డబ్బు ఆదా చేస్తూ ఆరోజు జరిగిన మాట వాస్తవమా కాదా? అని నిలదీశారు. టెండర్లలో లేని షరతు మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ 'సైట్ విజిట్ సర్టిఫికేషన్' అనే విధానం ఎందుకు పెట్టారు? ఎవరికి లాభం చేయడానికి? అంటూ ప్రశ్నలు సంధించారు.

సెలెక్టివ్‌గా ఎందుకు ఇచ్చారు?

నిబంధన అప్పటి నుంచి తొమ్మిది నెలల్లో ఎన్ని సంస్థలు ఇప్పటివరకు ఎంతమంది కాంట్రాక్టర్లు సైట్ సందర్శించారు? మీకు ఎన్ని ఈమెయిల్స్ వచ్చాయి? ఎన్ని లేఖలు వచ్చాయి? ఎన్ని సర్టిఫికేట్లు సింగరేణి సంస్థ జారీ చేసింది..? ఓ శ్వేతపత్రం డిమాండ్ చేస్తే ఇంత వరకు సమాధానం లేదన్నారు. కొంత మందికే సెలెక్టివ్‌గా ఎందుకు ఇచ్చారు మీరు? కొంతమందికే సెలెక్టివ్‌గా మీరు ఎందుకు మరి కొంతమంది కాంట్రాక్ట్ సంస్థలనే ఎందుకు మీరు ఎన్నుకుంటున్నారు? మిగతా వాళ్ళని ఎందుకు పక్కన పెడుతున్నారు? అంటూ నిలదీశారు. ఇందులో రింగ్ మాస్టర్, సృజన్ రెడ్డి అనే వ్యక్తి ముఖ్యమంత్రి బావమరిది అవునా.. కాదా? అని మేము అడిగితే ఇంతవరకు సమాధానం రాదని.. ఇంతవరకు ఆయన విషయంలో స్పష్టత రాదన్నారు. ఒక నైనీ నీ బొగ్గు గని టెండర్లే కాదు.. అన్ని టెండర్లకు పారదర్శకత ఉండాల్సిందేనన్నారు.

గతంలో రెండుసార్లు టెండర్లు

నైనీలో గతంలో 2021లో, 2022లో రెండుసార్లు మా ప్రభుత్వం ఉన్నప్పుడు టెండర్లు పిలిచామని, కానీ ఆ రోజు ఈ 'సైట్ విజిట్ సర్టిఫికేట్' అనే నిబంధన లేదన్నారు. మరి ఈ రోజు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవసరం లేనిది, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ నిబంధన ఎందుకు అవసరమైంది? సోలార్ పవర్ స్కామ్ గురించి కూడా మేము బయట పెట్టామన్నారు. భారతదేశంలో ఎక్కడైనా మెగావాట్‌కు రెండున్నర నుంచి మూడు కోట్లలో ఇవాళ సోలార్ నిర్మాణం జరుగుతుందని చెప్పారు. కానీ, తెలంగాణలో మాత్రం సింగరేణి పిలిచిన సోలార్ టెండర్లలో మాత్రం ఏడు కోట్లు అవుతున్నది. రెండున్నర మూడు కోట్లలో అయ్యే పని దేశం మొత్తంలో, ఒక్క తెలంగాణలో మాత్రం ఏడు కోట్లు ఎందుకు అవుతున్నది? ఇది స్కామ్ కాదా? సోలార్ పవర్‌లో అని మేము నిలదీస్తే ఇంతవరకు సమాధానం లేదన్నారు. ఎక్స్‌ప్లోజివ్స్ , జిలెటిన్ స్టిక్స్, 30 శాతం అదనంగా రేటు పెంచారని, డైరెక్టర్లు నిలదీస్తే బోర్డులో, వాళ్ళ మీద యాక్షన్ తీసుకున్నారు.. తప్ప కాంట్రాక్టర్లకు లాభం చేసే పనిలో మాత్రం కాంగ్రెస్ పార్టీ వెనకకు తగ్గలేదన్నారు. ఈ అన్ని విషయాలు ఇవాళ గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు.

# మేడారం జాతరను వైభవంగా జరుపుకోవాలి

- మన ఆత్మ గౌరవ ప్రతీకలు సమ్మక్క, సారలమ్మ
- ప్రపంచంలోనే అతిపెద్ద ఆదివాసీల జాతర మేడారం
- కోటిన్నరకుపైగా భక్తులు తరలి వచ్చే జాతర
- రూ.250 కోట్లతో ఆలయ ప్రాకారం విస్తరణ, అభివృద్ధి
- భక్తులకు ఇబ్బంది లేకుండా రోడ్లు, శాశ్వత వసతులు
- ఆదివాసీల సంప్రదాయాల పరిరక్షణ బాధ్యతగా తీసుకున్నం
- తల్లుల స్ఫూర్తితోనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు
- ప్రజలకు పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వాస్తవ దర్పణం, జనవరి 17 (స్టేట్ బ్యూరో హైదరాబాద్) :

**మేడారం మహాజాతరను వైభవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మ గౌరవానికి ప్రతీకలుగా కొలిచే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం మహా జాతరను వైభవంగా జరుపుకోవాలని కోరారు.**

ఆత్మగౌరవానికి ప్రతీకలుగా కొలిచే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం మహా జాతరను వైభవంగా జరుపుకోవాలని కోరారు. ఆదివాసీ ఆచార సంప్రదాయాలతో నాలుగు రోజుల పాటు జరిగే పండుగను వన దేవతల మహోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కోటిన్నరకుపైగా భక్తులు తరలి వచ్చే జాతరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ఘనంగా ఏర్పాట్లు చేసిందని చెప్పారు. చరిత్రలో నిలిచిపోయేలా మేడారం ఆలయాన్ని ప్రజా ప్రభుత్వం పునర్నిర్మించిందని గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. రూ.250 కోట్లతో ఆలయ ప్రాకారం విస్తరణతో పాటు సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్ద రాజు గద్దెలను విశాలంగా నిర్మించామన్నారు.

ఆదివాసీ ఆచారాలకు అనుగుణంగా పనులు

గిరిజన ఆదివాసీ ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని ఆధునీకరించి, ప్రాంగణానికి నలు దిశలా తోరణాలను నిర్మించినట్లు గుర్తు చేశారు. లక్షలాదిగా నిరంతరం మేడారం తరలివస్తున్న భక్తులకు ఇబ్బంది లేకుండా రోడ్లు, శాశ్వత మౌలిక వసతుల ఏర్పాటుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చిందన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించేందుకు, ఆదివాసీల ఆచారాలను పరిరక్షణను ప్రభుత్వం బాధ్యతగా స్వీకరించిందన్నారు. మేడారం తల్లుల స్ఫూర్తితో జరిపిన ప్రజాస్వామ్య పోరాటం ఫలితంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని వనదేవతల దీవెనలను గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా తల్లుల చెంత ప్రజా ప్రభుత్వం రాష్ట్ర మంత్రి మండలి సమావేశం నిర్వహించిందన్నారు. జనంకోసం ప్రాణాలైనా ఇవ్వాలనే సందేశం ఇచ్చిన మేడారం సమ్మక్క, సారలమ్మ తల్లుల స్ఫూర్తిగా రాష్ట్రాభివృద్ధికి పునరంకితమవుతామని సీఎం తెలిపారు.

నాలుగు రోజుల పండుగకు ఘనంగా ఏర్పాట్లు

నాలుగు రోజుల పండుగను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. కోటిన్నర మంది భక్తులు తరలివచ్చే అంచనాలు ఉండటంతో ప్రభుత్వ విభాగాలన్నీ సమన్వయంతో పని చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అమెరికా నుంచి సీఎం ఫోన్లో ప్రభుత్వ ఉన్నతాధికారులతో



మాట్లాడారు. గిరిజనులు, ఆదివాసీలు, అన్ని రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు అంతే భక్తి శ్రద్ధలతో వన దేవతలను దర్శనం చేసుకొని.. మొక్కులు చెల్లించుకోవాలని, జంపన్న వాగులో పుణ్య స్నానాలను ఆచరించాలని అన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకుండా భక్తులు సహకరించాలని కోరారు. పోలీసు విభాగంతో పాటు అన్ని విభాగాల అధికారులు కలిసికట్టుగా మహా జాతర వైభవంగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం అన్ని విభాగాల అధికారులు నాలుగు రోజుల పాటు నిర్విరామంగా భక్తులకు అందుబాటులో ఉండాలని అప్రమత్తం చేశారు.



# రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు ఎంపీ ఈటల శంకుస్థాపన

వాస్తవ దర్పణం, సిటీ బ్యూరో:

మల్కాజిగిరి నియోజకవర్గంలో ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు వాజపేయి నగర్, సఫిల్‌గూడ ప్రాంతాల్లో రైల్వే అండర్ పాస్ పనులను ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు ఇవ్వకపోవడం వల్లే అనేక రైల్వే ప్రాజెక్టులు దశాబ్దాల తరబడి పెండింగ్‌లో పడ్డాయని విమర్శించారు. 1993లో బొల్లారంలో శంకుస్థాపన చేసిన బ్రిడ్జి ఇప్పటికీ పూర్తి కాలేదని, 2014లో హరీష్‌రావు వేసిన శిలాఫలకాలు కూడా అలాగే ఉన్నాయని ఎద్దేవా చేశారు.

రాష్ట్రాలు సహకరించకపోయినా, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా 2022లో ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం వల్ల ఇప్పుడు రైల్వే శాఖే పూర్తి నిధులను భరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. MMTS కోసం రాష్ట్రం ఇవ్వాల్సిన రూ. 400 కోట్లు ఇవ్వకపోయినా, కేంద్రమే రూ. 1043 కోట్లు వెచ్చించి పనులు పూర్తి చేసిందని గుర్తుచేశారు. హైదరాబాద్‌లోని 100 ప్రాంతాల్లో ఇలాంటి అండర్ పాస్‌ల నిర్మాణానికి అనుమతులు తెచ్చానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసమే పనిచేస్తానని, అవసరమైతే అధికారులపై కఠినంగా వ్యవహరించడానికైనా వెనకాడనని ఈటల వ్యాఖ్యానించారు. మల్కాజిగిరి కార్పొరేటర్ల నిధుల కోసం పోరాడి రూ. 4 వేల కోట్లు మంజూరు చేయించానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని తన కొడుకులా భావిస్తానని, ప్రజల కోసం కష్టపడితే ఎప్పుడూ ఆశీర్వాదం ఉంటుందని హితవు పలికారు.

# నేడు రామంతాపూర్‌లో కరెంట్ కోత

వాస్తవ దర్పణం, సిటీ బ్యూరో



రామంతాపూర్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ఫిడర్ లలో వార్షిక నిర్వహణ పనులలో భాగంగా ఇవాళ ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ప్రగతి నగర్, నెహ్రూ నగర్, ఇందిరా నగర్, క్రోమా బిల్డింగ్, గణేష్ నగర్, పాత రామంతాపూర్, శారదా నగర్, ఆనంద్ నగర్, గోఖలే నగర్, ఎన్ ఎస్ టి ఐ, ఎ టి ఐ, హోమియోపతి ఆసుపత్రి, కిన్నెర గ్రాండ్ హోటల్, భారత్ పెట్రోల్ పంపు, రామంతాపూర్ మెయిన్ రోడ్డు ప్రాంతాలలో సరఫరా ఉండదని సంబంధిత ట్రాన్స్ కో ఎ ఇ కూతడి లావణ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్

వాస్తవ దర్పణం, సిటీ బ్యూరో

రామంతపూర్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పర్యవేక్షించారు. కామాక్షిపురం రోడ్ నెంబర్-7లో సీసీ రోడ్డు, భరత్ నగర్‌లో స్ట్రాంగ్ వాటర్ డ్రెయిన్, శాంతినగర్‌లో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్, వాసవి నగర్‌లో సీసీ రోడ్డు, శ్రీనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నిరంతరం అభివృద్ధి పనులు చేపడుతూ డివిజన్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని తెలిపారు. అలాగే చేపడుతున్న పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా, పనుల వేగాన్ని మరింత పెంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్వేత, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్, బీజేపీ నాయకులు గడ్డం సాయి, తమ్మల రవి, కల్మకల లింగం, శీలం సుధ, వీణ, వేముల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









# మేయర్ చేతుల మీదుగా ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కుల పంపిణీ

వాస్తవ దర్పణం, సిటీ బ్యూరో:




ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆర్థిక సాయం ప్రకటించారు. ఇందులో భాగంగా హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి చేతుల మీదుగా రూ.5 లక్షల విలువైన చెక్కులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదని ఎమ్మెల్యే తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు కష్టపడి చదివి, మంచి వైద్యులుగా మారి సమాజానికి సేవ చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు , మహేష్ గౌడ్, రాజు కుమార్, సీత రాము కాలనీ అధ్యక్షుడు రమేశ్, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థులు అబ్దుల్ కలాం ఆశయాలను సాకారం చేయాలి

వాస్తవ దర్పణం, సిటీ బ్యూరో:



ఉప్పల్‌లోని సాగర్ గ్రామర్ స్కూల్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు గొప్ప కలలు కనాలని, వాటిని సాధించేందుకు పట్టుదలతో చదవాలని పిలుపునిచ్చారు. మహానుభావుడు అబ్దుల్ కలాం చెప్పిన విధంగా విద్యార్థులు తమ లక్ష్యాలను సాకారం చేసుకోవాలని గుర్తుచేశారు. నేటి పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాల్సి ఉంటుందని ఆమె సూచించారు. గతంలో విద్య కొందరికే పరిమితమయ్యేదని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ విద్యను అందుబాటులోకి తెచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని విద్యాసంస్థలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నారని ఆమె ఈ సందర్భంగా కొనియాడారు.



# ఉప్పల్ అభివృద్ధిపై కార్పొరేటర్ రజిత ప్రత్యేక దృష్టి

వాస్తవ దర్పణం, సిటీ బ్యూరో:

అభివృద్ధి పనులతో ఉప్పల్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు. మంగళవారం ఉప్పల్ డివిజన్లోని శ్రీ రామ కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. శ్రీ రామ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం పనులు రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అతిత్వరలో మిగిలిన సీసీ రోడ్లు , డ్రైనేజీ నిర్మాణం పనులను పూర్తి చేస్తామని రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం HMWS అధికారులు రజనీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, తీగ సుధాకర్, మా శెట్టి రాఘవేంద్ర, కన్నమైన నరేష్,రంగ భాస్కర్ గౌడ్, అన్ని రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇస్మాయిల్, గుమిదేల్లీ శ్రీనివాస్,కుమ్మరి సాయి,గుమిదేల్లీ శ్రీకర్, తీగ గిరి, జగన్, కాలనీవాసులు పాల్గొన్నారు



# రామాలయం సమీపంలో సీసీ కెమెరాలు, వీధి దీపాల ఏర్పాటు చేయాలి

వాస్తవ దర్పణం, సిటీ బ్యూరో

ఉప్పల్‌లోని బీరప్పగడ్డ రామాలయం సమీపంలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) దృష్టికి తీసుకెళ్లారు. ఆ ప్రాంతంలో వీధి దీపాలు లేకపోవడంతో, చీకటి పడగానే గుర్తుతెలియని వ్యక్తులు మద్యం సేవిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రజలు వాపోయారు. రక్షణ కోసం వెంటనే సీసీ కెమెరాలు, లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఇర్షాద్ ఖాన్, ఈ విషయాన్ని వెంటనే నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పరమేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు నిరంతరం సహాయ సహకారం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.




# మా ఓటమికి కారణం అదే..



రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మహిళా జట్టుకు మరో ఓటమి ఎదురైంది. మహిళల ప్రీమియర్ లీగ్ 2026లో వరుసగా ఐదు మ్యాచ్‌లు గెలిచి ముందుగానే ప్లే ఆఫ్స్ చేరిన స్మృతి మంధాన సేన జోరుకు ఆ తర్వాత బ్రేక్ పడింది. ఢిల్లీ క్యాపిటల్స్ చేతిలో తొలి ఓటమి చవిచూసిన ఆర్సీబీ.. సోమవారం నాటి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ చేతిలోనూ పరాజయం పాలైంది.

**రిచా ఘోష్ భేష్**

ఈ నేపథ్యంలో ఓటమి స్పందిస్తూ కెప్టెన్ స్మృతి మంధాన (Smriti Mandhana) కీలక వ్యాఖ్యలు చేసింది. ''రిచా ఘోష్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. ఆమె ఆటను మేమంతా ఆస్వాదించాము. నదైన్ డిక్లెర్క్ కూడా తన వంతు ప్రయత్నం చేసింది. నాట్ వరల్డ్‌క్లాస్ ప్లేయర్. ఒకచోట పడిన బంతిని మూడు వేర్వేరు విధాలుగా షాట్లు బాదగల సత్తా ఆమెకు ఉంది.

నాట్ మ్యాచ్‌ను ముంబై వైపు తిప్పేసింది. అద్భుతంగా ఆడి జట్టును గెలిపించుకుంది. అయితే, ఈ రోజు మా బౌలర్లు పెద్దగా రాణించలేకపోయారు. తొలి ఐదు మ్యాచ్‌లలో మా బౌలింగ్ అద్భుతంగా ఉంది. కానీ రోజు మా వాళ్లు సరైన రీతిలో బౌలింగ్ చేయలేదు. టీ20 క్రికెట్ లో ఇలాంటివి సహజమే.

**మా బౌలర్లు విఫలమయ్యారు**

కొన్నిసార్లు మన వ్యూహాలు బెడిసికొడతాయి. ఏదేమైనా లారెన్ బెల్ కొత్త బంతితో అద్భుతంగా ఆడింది. ఆ తర్వాత తిరిగి వచ్చి కూడా తన వంతు సహకారం అందించింది. కానీ మిగిలిన వాళ్లలో ఒక్కరు కూడా ఈరోజు సరిగ్గా ఆడలేదు. నదైన్ మాత్రం రెండు కష్టతరమైన ఓవర్లను అద్భుతంగా వేసింది'' అని పేర్కొంది. ముంబై చేతిలో తమ ఓటమికి బౌలర్లే కారణమని స్మృతి మంధాన విశ్లేషించింది.

కాగా ఆర్సీబీతో మ్యాచ్‌లో ముంబై బ్యాటర్ నాట్ సివర్ బ్రంట్ (57 బంతుల్లో 100 నాటౌట్; 16 ఫోర్లు, 1 సిక్స్) మెరుపు శతకం బాదింది. తద్వారా వడోదరలో సోమవారం జరిగిన పోరులో ముంబై 15 పరుగుల తేడాతో ఆర్సీబీని ఓడించింది.

తొలుత ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీస్కోరు చేసింది. తర్వాత బెంగళూరు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 184 పరుగులు చేసి ఓడింది. రిచా ఘోష్ (50 బంతుల్లో 90; 10 ఫోర్లు, 6 సిక్సలు) మాత్రమే చివరి వరకు వీరోచిత పోరాటం చేసింది. ఈ మ్యాచ్‌లో స్మృతి మంధాన ఆరు పరుగులు మాత్రమే చేసి అవుటైంది.

# దెబ్బ అదుర్స్ కదూ!.. బంగ్లాదేశ్‌కు దిమ్మతిరిగేలా..



బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) మొండి వైఖరి కారణంగా భారీ మూల్యమే చెల్లించాల్సి వచ్చింది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) రెండుసార్లు అవకాశం ఇచ్చినా తీరు మార్చుకోని కారణంగా.. బంగ్లా జట్టును టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీ నుంచి తప్పించారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం, బీసీబీ నిర్ణయాల కారణంగా ప్రపంచకప్ ఆడాలన్న ఆటగాళ్ల కల ఈసారికి దూరమైంది. అంతేకాదు.. ఆ సెగ బంగ్లాదేశ్ జర్నలిస్టులకు కూడా తగిలినట్లు తెలుస్తోంది. భారత్ శ్రీలంక (India Sri Lanka)వేదికలుగా జరిగే వరల్డ్‌కప్ టోర్నీ కవరేజ్ కోసం వంద మందికి పైగా జర్నలిస్టులు అక్రిడేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. అయితే, ఐసీసీ మాత్రం వీరి దరఖాస్తులు, అభ్యర్థనలను తిరస్కరించినట్లు (Were Denied visa and Accreditation) సమాచారం. దీంతో ఈసారి బంగ్లా జర్నలిస్టులు ఈ టోర్నీని ప్రత్యక్షంగా కవర్ చేసే అవకాశం లేకుండా పోయింది. ఈ విషయం గురించి ఆజ్‌కర్ ప్రతిక స్పోర్ట్స్ ఎడిటర్ రానా అబ్బాస్ ఎన్డీటీవీతో మాట్లాడుతూ.. తీవ్ర నిరాశ వ్యక్తం చేశాడు.

చాలా బాధగా ఉంది ''బంగ్లాదేశ్‌లో ఇంతకు ముందెన్నడూ ఇలాంటి ఘటన జరుగలేదు. 1999లో బంగ్లా జట్టు తొలిసారి ప్రపంచకప్ ఆడేకంటే ముందు నుంచే బంగ్లాదేశీ జర్నలిస్టులు ఈ ఈవెంట్‌ను కవర్ చేస్తున్నారు. భారత్ పాకిస్తాన్ వంటి కీలక మ్యాచ్‌లు.. ముఖ్యంగా భారత్‌లో జరిగిన మ్యాచ్‌లను కూడా కవర్ చేశారు. గతంలో ఎప్పుడూ ఇలా అందరు కరస్పాండెంట్‌ల దరఖాస్తులను తిరస్కరించిన దాఖలాలు లేవు. ఇదొక దురదృష్టకర ఘటన. నాకైతే చాలా బాధగా ఉంది'' అని రానా అబ్బాస్ విచారం వ్యక్తం చేశాడు.

ఈ నేపథ్యంలో ఎన్డీటీవీ ఐసీసీ అధికారి స్పందన కోరగా.. బంగ్లాదేశ్‌కు దిమ్మతిరిగేలా కౌంటర్ ఇచ్చారు. ''భారత్‌లో తమ వాళ్లకు రక్షణ ఉండదని బంగ్లాదేశ్ ప్రభుత్వం పదే పదే వాదించింది. అందుకే వాళ్లకు వీసాలు, అక్రిడేషన్లు ఇవ్వలేదు'' అంటూ ఇచ్చిపడేశారు సదరు అధికారి. అయితే, నిబంధనల ప్రకారం నలభై మందికి మించకుండా అక్రిడేషన్లు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తాజా సమాచారం.

# వరల్డ్‌కప్‌లో సూర్యవంశీ ధనాధన్



అండర్ 19 ప్రపంచకప్ టోర్నీ 2026లో భారత జట్టు చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ జోరు కొనసాగిస్తున్నాడు. తొలి మ్యాచ్‌లో భాగంగా యూఏఈపై రెండు పరుగులే చేసి విఫలమైన ఈ లెఫ్టాండర్.. ఆ తర్వాత బంగ్లాదేశ్‌తో మ్యాచ్ (72)తో ఫామ్‌లోకి వచ్చాడు.

**తొలుత బ్యాటింగ్**

చివరగా న్యూజిలాండ్‌పై 23 బంతుల్లో 40 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ (Vaibhav Suryavanshi).. తాజాగా జింబాబ్వేపై ప్రతాపం చూపాడు. బులవాయో వేదికగా మంగళవారం నాటి వన్డేలో టాస్ ఓడిన భారత్... ఆతిథ్య జింబాబ్వే ఆహ్వానం మేరకు తొలుత బ్యాటింగ్‌కు దిగింది.

**వైభవ్ ధనాధన్**

ఈ క్రమంలో భారత ఓపెనర్లు ఆరోన్ జార్జ్, వైభవ్ సూర్యవంశీ దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించారు. అయితే, ఆరోన్ 16 బంతుల్లో 23 పరుగులు చేసి జోరు మీదున్న వేళ జింబాబ్వే పేసర్ పనాషే మజాయ్ షాకిచ్చాడు. అతడి బౌలింగ్‌లో షాట్ బాదే క్రమంలో ఆరోన్.. సింబరెషెకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు.

దీంతో వన్‌డౌన్ బ్యాటర్, కెప్టెన్ ఆయుశ్ మాత్రేతో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దే బాధ్యతను వైభవ్ సూర్యవంశీ తీసుకున్నాడు. ఈ క్రమంలో నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్ల సాయంతో.. కేవలం 24 బంతుల్లోనే యాభై పరుగులు పూర్తి చేసుకున్నాడు ఈ పద్నాలుగేళ్ల బ్యాటర్.

**52 పరుగులు చేసి**

మొత్తంగా 30 బంతులు ఎదుర్కొన్న వైభవ్ సూర్యవంశీ.. 52 పరుగులు చేసి నిష్క్రమించాడు. టటెండ చిముగొరొ బౌలింగ్‌లో సింబరెషెకు క్యాచ్ ఇచ్చి మూడో వికెట్‌గా వెనుదిరిగాడు.

కాగా ఆయుశ్ మాత్రే (21) రూపంలో జింబాబ్వే రెండో వికెట్ దక్కించుకుంది. కాగా ఇప్పటికే ఆడిన మూడు మ్యాచ్‌లలో విజయాలు సాధించిన భారత్‌కు.. సూపర్ సిక్స్ దశలో ఇదే తొలి మ్యాచ్.

**తుదిజట్లు:**

**భారత్**

ఆరోన్ జార్జ్, వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), వేదాంత్ త్రివేది, కనిష్క్ చౌహాన్, ఆర్ఎస్ అంబరీష్, ఖిలాన్ పటేల్, హెనిల్ పటేల్, ఉద్ధవ్ మోహన్.

**జింబాబ్వే**

నథానియల్ హ్లాబంగానా (వికెట్ కీపర్), టకుడ్జ్వా మకోని, కియాన్ బ్లిగ్నాట్, వెబ్‌స్టర్ మధిధి, ధ్రువ్ పటేల్, లీరోయ్ చివౌలా, సింబరెషె మడ్జెంగెరెరె (కెప్టెన్), బ్రాండన్ సెంజెర్, మైఖేల్ బ్లిగ్నాట్, టాటెండ చిముగోరో, పనాషే మజాయ్.



# కొలెస్ట్రాల్ తగ్గడానికి ఏ రొట్టె మంచిది

అన్నం తక్కువగా తినాలనగానే చాలా మందికి చూసే మరో ఆప్షన్ రోటీ. రెండు రోటీలు తిని కప్పు రైస్ తింటే చాలు కడుపు నిండుతుంది. ఇందులో కూడా మనకి చాలా రకాల ఆప్షన్స్ ఉన్నాయి. అయితే, ఏ రోటీ ఎక్కువగా ఆరోగ్యానికి మంచిదో తెలియదు. అలాంటప్పుడు ఆరోగ్యంగా ఉండేందుకు ఏ రొట్టె తినాలి, ఏ రొట్టె తింటే ఏయే లాభాలో తెలుసుకోండి. రోటీలు మన ఇండియన్ ఫుడ్‌లో ముఖ్య భాగం. ఇండియాలో చాలా మంది రోటీలను తింటారు. ఇది కడుపు నిపంపడమే కాదు, ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. ఈ రోటీలలో కూడా మనకి జొన్న రొట్టె, రాగి రొట్టె, మిల్లెట్ రొట్టె, మొక్కజొన్న రొట్టె ఇలా ఎన్నో రకాల రొట్టెలు ఉన్నాయి. ఇవన్నీ కూడా ఒకే ప్రయోజనాన్ని అందించవు. ఒక్కో రొట్టె తినడం వల్ల ఒక్కో లాభం ఉంటుంది. కాబట్టి, ఏ రొట్టె తింటే ఏ లాభమో చెబుతున్నారు డాక్టర్ అమిత్. ఆ వివరాలు తెలుసుకోండి.



### గోధుమరొట్టె

ఎక్కువగా తినే రొట్టెల్లో గోధుమ రొట్టె కూడా ఒకటి. అది మంచిది కాదని చెబుతారు. గోధుమల్ని ప్రాసెస్ చేసినప్పుడు అందులో ఫైబర్ తగ్గుతుంది. చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ చిరుధాన్యాల కంటే ఎక్కువగా ఉంటుంది. అందువల్ల గోధుమరొట్టెతో కొద్దిగా సోయా, శనగల్ని కలిపి తీసుకోవడం మంచిది.



### మిల్లెట్స్ రోటి

చలికాలంలో మిల్లెట్ రోటీ తినడం కూడా చాలా మంచిది. దీని వల్ల బాడీ వెచ్చగా ఉంటుంది. అంతేకాకుండా, ఎక్కువ మొత్తంలో ఫైబర్, ఐరన్‌లు అందుతాయి. మిల్లెట్ రోటీ తింటే మలబద్ధకం, ఉబ్బరం తగ్గుతుంది. అయితే, మంచిది కదా అని ఎక్కువగా తినొద్దు. వారానికి రెండు సార్లు మాత్రమే మిల్లెట్స్‌ని తినడం అలవాటు చేసుకోండి.



### రాగి రోటి

రాగి రొట్టె అనేది హెల్దీ ఆప్షన్. ఎందుకంటే రాగుల్లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గడానికి, రక్తంలో చక్కెర తగ్గేందుకు, బలమైన ఎముకలకి, జీర్ణక్రియకి, దీర్ఘకాలిక శక్తికి, మంచి నిద్రకి, పిల్లల పెరుగుదలకి రాగి రొట్టె చాలా మంచిది. ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. కాబట్టి, ఇది బెస్ట్ రోటీ.



### బియ్యం రొట్టె

బియ్యం రొట్టెలో కూడా ఫైబర్ తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. చక్కెర స్పీడ్‌గా పెరుగుతుంది. దీన్ని తిన్న వెంటనే ఆకలిగా అనిపిస్తుంది. డయాబెటిస్, PCOS ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలి.



### మొక్కజొన్న రొట్టె

మొక్కజొన్నలతో చేసిన రొట్టె కూడా చలికాలంలో ఎక్కువగా తింటారు. దీనికి కారణం ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉండడమే. కానీ, కార్బోహైడ్రేట్స్ కూడా ఉంటాయి. దీంతో త్వరగా షుగర్ లెవల్స్ పెరుగుతాయి. అయితే, జీర్ణం కావడానికి కాస్తా కష్టంగా మారి గ్యాస్, బరువు పెరగడానికి కారణమవుతుంది. కాబట్టి, తక్కువగా తినాలి.



### జొన్న రొట్టె

జొన్న రొట్టెల్లో సంక్లిష్ట కార్బోహైడ్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో కూడా గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీని వల్ల కడుపులో నెమ్మదిగా జీర్ణమవుతుంది. దీనిని తినడం వల్ల షుగర్ లెవల్స్ ఒక్కసారిగా పెరగవు. దీనిని తినడం వల్ల మరో లాభమేంటంటే కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. బరువు పెరుగుతున్నామనే భయమున్నవారు ఈ రొట్టెని తినడం మంచిది.

# ఒత్తిడికి మూలం డబ్బేనా!?

ఇన్నాళ్లు పని ఒత్తిడి, ఎగ్జామ్ భయం, కెరీర్ భయం వాటివల్ల ఒత్తిడికిలోనై అనారోగ్యం పాలవ్వుతున్నాం అనుకున్నాం. కానీ మంచి ఉన్నత పొజిషన్లలలో ఉన్నవాళ్లు సైతం ఒత్తిడి లేదా ఆందోళనల బాధితులే. ఎందుకంటే మనందరం 'సమయం' అంటే 'డబ్బు' అనే భావనతో కూడిన విధానంలో బతుకుతున్నాం, ఉద్యోగాలు చేస్తున్నాం. సింపుల్‌గా చెప్పాలంటే.. యావత్తు ప్రపంచం కూడా స్టాక్ మార్కెట్ వార్తలతోనే మేల్కొంటోంది. అస్థిర మార్కెట్లు, త్రైమాసిక లక్ష్యాలు, క్లయింట్ అంచనాలు..తదితర ఒత్తిళ్లను ఆహ్వానించే వాళ్లం అని చెప్పొచ్చు. ఆ ఆలోచన తీరు మనల్ని ఏ స్థాయిలో ఒత్తిడి అనే గందరగోళంలో కొట్టుకుపోయేలా ..ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందో తెలిస్తే విస్తుపోతారు. అంతేగాదు ఈ ఒత్తిడి ఎంత భయంకరమైనదో..రోజువారి జీవిత పోరాటంలో అది మనల్ని ఎంతలా చిత్తుచేసి..అనారోగ్యం పాలు చేస్తుందో కళ్లకుకట్టినట్లుగా వివరించారు ఆరోగ్య నిపుణులు. దాన్ని అధిగమించేలే మన ధోరణి మారకపోతే అంతేసంగతులు అని గట్టిగా హెచ్చరిస్తున్నారు కూడా. సాధారణ వ్యక్తులు కంటే ఆర్థిక రంగంలో ఉన్న నిపుణులే ఒత్తిడి బాధితులుగా మారుతున్నారని చెబుతున్నారు. ముఖ్యంగా కార్పొరేట్ ఫైనాన్స్, ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ వంటి ఫైనాన్స్ నిపుణులకు రోజు టెన్షన్‌తో ప్రారంభం..ముగింపు ఉంటుందట. ఇలాంటి వాతావరణంలో పనిచేయడంతో దీర్ఘకాలికి ఒత్తిడి శరీరంలోని కార్డిసాల్ స్థాయిలను ప్రభావితం చేస్తుంది. ఇది బ్రెయిన్ నుంచి, జీవక్రియ, సంతానోత్పత్తి తదితర అన్నిటిని ప్రభావితం చేసి హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది. ఈ కార్డిసాల్ స్థాయిల్లోని హెచ్చు తగ్గులు..మహిళలు, పురుషల్లోని, ఈస్ట్రోజెన్‌టెస్టోస్టెరాన్ సమతుల్యతకు అంతరాయం ఏర్పరుస్తుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు. ఫలితంగా ఇన్సులిన్, థైరాయిడ్ హార్మోన్లపై దుష్ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. దాంతో మహిళలు, పురుషులు పునరుత్పత్తి సమస్యలు, అధిక బరువు, నిద్రలేమి, చెడు కొలెస్ట్రాల్, త్వరితగతిన అలసిపోవడం వంటి అనారోగ్య సమస్యలను ఎదుర్కొనక తప్పదని చెబుతున్నారు. దీంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని అన్నారు. ఒక్కోసారి అతిగా తినడం లేదా ఆకలిని కోల్పోవడం వంటి సమస్యలకు దారితీస్తుందని కూడా హెచ్చరిస్తున్నారు.



### ఏవిధంగా చిత్తు చేస్తోందంటే..

సాధారణంగా ఈ అధిక ఒత్తిడి నిద్రలేమికి దారితీస్తుంది. ఈ నిద్రలేమి అనేది సంతానోత్పత్తి సమస్యలను తీవ్రతరం చేసే కీలక అంశం. ఈ నిద్రలేమి మెలటోనిన్ సాధారణ ఉత్పత్తిని దెబ్బతీసి పునరుత్పత్తికి సంబంధించిన హార్మోన్లను ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. శరీరానికి తగిని నిద్ర బాడీకి మంచి రీచార్జ్‌లా పనిచేస్తుందని చెబుతున్నారు. ఇలాంటి తీవ్రమైన అనారోగ్య సమస్యల బారిన పడకూడదంటే..ఆరోగ్యకరమైన జీవనశైలి, మంచి ఆహారపు అలవాట్లను రోజువారీ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచిస్తునన్నారు నిపుణులు. ముఖ్యంగా డిజిటల్ డిటాక్స్, మెగ్నీషియం అధికంగా ఉండే ఆహారాలు, సూర్యకాంతికి బహిర్గతం అవ్వడం, ప్రతి 20 నిమిషాలకు కదలికలు, మంచి నిద్ర తదితరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడు కార్టిసాల్ స్థాయిలు ఆటోమేటిగ్గా తగ్గి హార్మోన్ల బ్యాలెన్స్‌కు మద్దతిస్తుంది, ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుంది. నిజానికి ఆర్థిక ప్రపంచం ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పలేం..నిరంతర వృద్ధి..పతనం అనేవి ఒక చక్రంలా సాగుతుంటుంది.

కానీ ఆరోగ్య విషయంలో అలా కాదు. ఒక్కసారి పాడైతే బాగుచేసుకోవడం అంత సులభం కాదు..ఆ నష్టాన్ని అంత వేగంగా పూడ్చుకోలేమనేది గుర్తెరగాలి అని నొక్కి చెబుతున్నారు నిపుణులు. అందువల్ల ఆరోగ్యమే అసలైన సంపద అనేది అస్సలు మరువ్వద్దు అని హితవు పలుకుతున్నారు ఆరోగ్య నిపుణులు.

వాస్తవ దర్పణం
తెలుగు దిన పత్రిక



# ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్తాన్ ను ఉతికి ఆరేసిన భారత్!!

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో పాకిస్తాన్‌పై భారత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. తమపై తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని మండిపడింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. గత ఏడాది పహల్గామ్ దాడి అనంతరం తాము చేపట్టిన చర్యలను వక్రీకరించి చూపుతోందని నిప్పులు చెరిగింది. అంతర్జాతీయ నిబద్ధతలను పదే పదే ఉల్లంఘిస్తోందని కూడా స్పష్టం చేసింది.

భద్రతమండలి సమావేశంలో ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ మాట్లాడారు. పాకిస్థాన్ తప్పుడు ప్రచారాలను, ఉగ్రవాదాన్ని చట్టబద్ధం చేసే ప్రయత్నాలను స్పష్టంగా ఖండించారు. భారత్, భారత పౌరులకు హాని కలిగించడమే ఏకైక అజెండాగా పాకిస్తాన్ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలకు తాను ఇచ్చే సమాధానం ఇదేనంటూ ప్రసంగాన్ని మొదలు పెట్టిన హరీష్.. ఆ దేశ వైఖరిని తప్పుపట్టారు. ఉగ్రవాద ప్రోత్సాహిత విధానాలపై ఉతికి ఆరేశారు.

గత సంవత్సరం భారత్ చేపట్టిన సైనిక చర్యలకు సంబంధించి పాకిస్తాన్ భద్రతమండలికి సమర్పించిన నివేదికను హరీష్ పూర్తిగా తిరస్కరించారు. అది అసత్య, స్వార్థపూరిత కథనమని స్పష్టం చేశారు. జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో 2025 ఏప్రిల్‌లో జరిగిన దాడిని ప్రస్తావిస్తూ పాకిస్తాన్ ప్రోత్సహిత ఉగ్రవాదులు జరిపిన హేయమైన దాడిలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలను కోల్పోయారని భద్రతమండలికి గుర్తు చేశారు.

ఈ దారుణమైన ఉగ్రవాద చర్యకు పాల్పడిన సూత్రధారులు, ఉగ్రవాద సంస్థలకు నిధులు సమకూర్చిన వారిని అంతర్జాతీయ స్థాయిలో నిలదీయాలంటూ భద్రత మండలి సైతం సూచించిందని, తాము సరిగ్గా అదే చేశామని హరీష్ వివరించారు. భారత్ స్పందన పరిమితమైనదని, నిర్దిష్ట లక్ష్యంతో కూడుకున్నదని ఉద్ఘాటించారు. తాము తీసుకున్న చర్యలు ఉద్రిక్తతను పెంచనివని అభివర్ణించారు. బాధ్యతాయుతమైనవని పేర్కొన్నారు.

ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడం, ఉగ్రవాదులను నిర్వీర్యం చేయడంపై దృష్టి సారించిన చర్యలేనని ఆయన వివరించారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత కూడా మే తొలి వారం వరకూ పాకిస్తాన్ తమను బెదిరిస్తూ వచ్చిందని, ఆ తర్వాతే ఆ దేశం శాంతిని కోరిందని గుర్తు చేశారు. మే 10న పాకిస్థాన్ సైన్యం నేరుగా తమకు ఫోన్ కాల్ చేసి పోరాటాన్ని ఆపాలని వేడుకుందని, ఈ ఆపరేషన్ల వల్ల పాకిస్తాన్ కు స్పష్టమైన నష్టం వాటిల్లిందని చెప్పారు.

# దేశ చరిత్రలోనే అతిపెద్ద ఆఫ్‌షోర్ ఎయిర్‌పోర్ట్



భారతదేశ విమానయాన ముఖచిత్రాన్ని మార్చేలా సముద్ర గర్భాన ఒక అద్భుత నిర్మాణం రూపుదిద్దుకోబోతోంది. అధునాతన సాంకేతికతతో నీటిపై నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టు, ఏటా కోట్లాది మంది ప్రయాణికులకు మరియు భారీ కార్గో రవాణాకు కేంద్ర బిందువుగా మారనుంది. గాలి, నీరు, రోడ్డు మరియు రైలు మార్గాలను ఒకేచోట కలిపే ఈ అరుదైన మౌలిక సదుపాయం, గ్లోబల్ లాజిస్టిక్స్ రంగంలో దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టనుంది. పారిశ్రామిక విప్లవానికి సరికొత్త గేట్‌వే గా నిలిచే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు వివరాలు ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి

మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో దేశంలోనే మొట్టమొదటి ఆఫ్‌షోర్ విమానాశ్రయ (India's First Offshore Airport) నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. సుమారు రూ.45,000 కోట్ల భారీ అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు, అంతర్జాతీయ ప్రమాణాలతో సముద్రంలో భూమిని పునరుద్ధరించడం (Land Reclamation) ద్వారా నిర్మించనుండటం విశేషం. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయంలో సింహభాగం అంటే దాదాపు రూ.25,000 కోట్లు కేవలం సముద్రంలో కృత్రిమ ద్వీపాన్ని నిర్మించడానికి (Land Reclamation) వెచ్చించాల్సి ఉంటుందని అంచనా. మిగిలిన ₹20,000 కోట్లతో అత్యాధునిక టెర్మినల్స్, రన్‌వేలు మరియు ఇతర విమానయాన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తారు. మహారాష్ట్ర ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (MADC) ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రిఫీజిబిలిటీ అధ్యయనం తుది దశకు చేరుకోవడంతో, ఈ మెగా ప్రాజెక్టు పట్టాలెక్కే సమయం ఆసన్నమైందని స్పష్టమవుతోంది.

ఈ విమానాశ్రయం కేవలం ప్రయాణికుల రవాణాకే పరిమితం కాకుండా, ఏటా 3 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును నిర్వహించే సామర్థ్యంతో దేశంలోనే అతిపెద్ద 'కార్గో హబ్'గా అవతరించనుంది. ఏటా 90 మిలియన్ల మంది ప్రయాణికుల రాకపోకలకు వీలుగా రెండు సమాంతర రన్‌వేలను ఇక్కడ ప్లాన్ చేశారు. ప్రతిపాదిత వాదవన్ ఓడరేవు (Vadhvan Port) కు సమీపంలోనే ఇది ఉండటం వల్ల, సముద్ర మరియు వైమానిక మార్గాల మధ్య అద్భుతమైన సమన్వయం (Synergy) ఏర్పడి, అంతర్జాతీయ వాణిజ్యానికి ఇది కేంద్రబిందువుగా మారుతుంది. ఈ ప్రతిష్టాత్మక విమానాశ్రయ ప్రాజెక్టు కేవలం వైమానిక రవాణాకే పరిమితం కాకుండా, దేశపు రవాణా వ్యవస్థలో ఒక సమగ్ర విప్లవాన్ని తీసుకువచ్చేలా డిజైన్ చేయబడింది. ప్రాజెక్టు విజయవంతం కావడానికి అవసరమైన అత్యంత కీలకమైన అంశం 'రవాణా అనుసంధానం' (Connectivity). ఈ నేపథ్యంలో, విమానాశ్రయం నుండి ప్రయాణికులు, సరుకు రవాణా వేగంగా జరిగేలా రోడ్డు... రైలు, సముద్ర మార్గాలను అనుసంధానిస్తూ ఒక పటిష్టమైన బహుళప్రణాళికా మ్యాప్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది.

### రెండూ పక్కపక్కనే

**ముఖ్యంగా ఈ ప్రాజెక్టు పారిశ్రామిక ప్రయోజనాలను పరిశీలిస్తే, ఇది ఢిల్లీ-ముంబై ఇండస్ట్రియల్ కారిడార్ (DMIC), వెస్ట్రన్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌లకు ఒక ప్రధాన 'గేట్‌వే'గా వ్యవహరిస్తుంది. వాదవన్ సీపోర్ట్, ఈ ఆఫ్‌షోర్ ఎయిర్‌పోర్ట్ రెండూ పక్కపక్కనే ఉండటం వల్ల, అంతర్జాతీయ మార్కెట్లకు భారతీయ ఉత్పత్తులను సముద్ర మరియు వైమానిక మార్గాల ద్వారా అతి తక్కువ ఖర్చుతో, వేగంగా పంపే అవకాశం కలుగుతుంది. ఇది దేశీయ తయారీ రంగానికి మరియు ఎగుమతులకు ఊపిరి పోసే కీలక మౌలిక సదుపాయంగా నిలవనుంది.**


### మరింత వేగంగా చేరుకోవడానికి

రోడ్డు రవాణా పరంగా చూస్తే, ఈ విమానాశ్రయం అత్యంత వ్యూహాత్మకమైన వడోదరముంబై ఎక్స్‌ప్రెస్‌వేకు నేరుగా అనుసంధానించబడుతుంది. దీనికి తోడు, ముంబై మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని మరింత వేగంగా చేరుకోవడానికి 8లేన్ల ఉత్తన్‌విరార్ సీలింక్‌ను ఈ ప్రాజెక్టుతో అనుసంధానించనున్నారు. ఇది ముంబై నగరంతో ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా, పారిశ్రామిక ఉత్పత్తుల తరలింపుకు ఒక గ్రీన్ కారిడార్‌లా ఉపయోగపడుతుంది.

### బుల్లెట్ ట్రైన్ కారిడార్

రైల్వే నెట్‌వర్క్ విషయంలో కూడా ఈ ప్రాజెక్టు అత్యంత శక్తివంతంగా ఉండబోతోంది. వెస్ట్రన్ రైల్వేకు సంబంధించిన ప్రత్యేక మెట్రో లింక్ ద్వారా సాధారణ ప్రయాణికులకు సౌలభ్యం కలగడమే కాకుండా, దేశపు తొలి ముంబైఅహ్మదాబాద్ హైస్పీడ్ రైలు (బుల్లెట్ ట్రైన్) కారిడార్‌తో కూడా దీనికి అనుసంధానం కల్పించనున్నారు. దీనివల్ల రెండు ప్రధాన నగరాల మధ్య ప్రయాణించే పారిశ్రామికవేత్తలు మరియు పర్యాటకులకు ఈ ఆఫ్‌షోర్ విమానాశ్రయం ఒక ప్రధాన రవాణా కేంద్రంగా మారుతుంది.

# రూ.400 కోట్ల దారిదోపిడీ, మాయమైన కంటెయినర్లు వెనక మిస్టరీ



రాత్రి చీకట్లో... గుజరాత్ నుంచి బయలుదేరిన రెండు భారీ కంటెయినర్లు! చేరుకోవాల్సిన గమ్యం తిరుపతి... వయా.. మహారాష్ట్ర, గోవా, కర్ణాటక. లోపల ఏముంది? వందల కోట్ల రూపాయల నోట్ల కట్టలు! కట్ చేస్తే.. అక్టోబరు 22... ఆ కంటెయినర్లు కర్ణాటక అడవుల మధ్య ఉన్న చోర్లా ఘాట్‌కు చేరాయన్న తర్వాత కథ ఒక్కసారిగా తలకిందులైంది. "డబ్బు మాయం అయ్యింది!" ఈ ఒక్క న్యూస్ తో దేశ రాజకీయాల్లో కలకలం మొదలైంది.

గుజరాత్ నుంచి మహారాష్ట్ర, గోవా మీదుగా తిరుపతి వైపు ప్రయాణిస్తున్న రెండు భారీ కంటెయినర్లు... లోపల వందల కోట్ల రూపాయల నోట్ల కట్టలు ఉన్నాయన్న ఆరోపణలతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా సంచలనం రేగింది. అక్టోబరు 22న కర్ణాటకలోని చోర్లా ఘాట్ ప్రాంతంలో ఈ కంటెయినర్లు దారిదోపిడీకి గురయ్యాయన్న ఫిర్యాదు, రాజకీయాలు. పోలీసుల మధ్య ఘర్షణగా మారి తీవ్ర కలకలం సృష్టిస్తోంది. ఒక రాష్ట్రం 'భారీ దోపిడీ' అంటుంటే, మరో రాష్ట్రం 'అది అసలు జరిగినట్టే లేదు' అని తేల్చేయడం ఈ వ్యవహారాన్ని మరింత మర్మమైనదిగా మార్చింది.

### కథ అక్కడే మొదలైంది..

ఈ కథకు తెరలేపింది మహారాష్ట్రలోని నాసిక్ గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో డిసెంబరు 17న నమోదైన ఫిర్యాదు. సందీప్ దత్త పాటిల్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదులో, అక్టోబరు 22న రూ.400 కోట్లతో వెళ్తున్న రెండు కంటెయినర్లు దోపిడీకి గురయ్యాయని పేర్కొన్నాడు. అయితే, ఫిర్యాదుకు ముందే అతడు విడుదల చేసిన వీడియో మాత్రం ఈ కేసును పూర్తిగా మలుపు తిప్పింది. ఆ వీడియోలో రూ.400 కోట్ల మాట కాస్తా రూ.1000 కోట్ల దోపిడీగా మారింది. వీడియో వైరల్ కావడంతో ప్రభుత్వ యంత్రాంగం ఉలిక్కిపడింది.

### ఆ దోపిడీకి తానే కారణమంటూ..

సందీప్ దత్త వాదన మరింత షాకింగ్‌గా మారింది. విశాల్‌నాయుడు, కిశోర్ శేఠ్ అనే ఇద్దరు వ్యక్తులు తనను కిడ్నాప్ చేసి, ఆ దోపిడీకి తానే కారణమంటూ నెలన్నర పాటు వేధించారని అతడు ఆరోపించాడు. ఈ వ్యవహారానికి వెనుక విరాట్ గాంధీ ఉన్నాడని కూడా ఫిర్యాదులో పేర్కొనడం సంచలనంగా మారింది. ఈ ఆరోపణలతో కేసు తీవ్రత ఒక్కసారిగా పెరిగిపోయింది. పరిస్థితి చేజారుతున్నదని భావించిన మహారాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక దర్యాప్తు బృందం (SIT)ను ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. దర్యాప్తులో భాగంగా జనవరి 16న కర్ణాటకలోని బెళగావి జిల్లా ఖానాపుర పోలీస్ స్టేషన్‌కు లేఖ రాసి సహకారం కోరారు. అయితే, ఆ లేఖలో కేసుకు సంబంధించిన కీలక వివరాలు లేవన్న ఆరోపణలతో మరో వివాదం మొదలైంది.

### రూ.50 వేల లోపు మోసమా? కోర్టు చుట్టూ తిరగక్కర్లేదు.. నేరుగా మీ డబ్బు మీకే!

ఈ కేసుకు పూర్తిగా కొత్త మలుపు

బెళగావి ఎస్పీ రామరాజన్ కామెంట్స్ తో ఈ కేసుకు పూర్తిగా కొత్త మలుపు తిరిగింది. ఈ ఘటన జరిగినట్టు చెప్పబడుతున్న చోర్లా ఘాట్ ప్రాంతంలో దోపిడీకి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేవని ఆయన స్పష్టం చేశారు. బాధితుల ఫిర్యాదు లేదని, కనీసం దోపిడీకి గురైన కంటెయినర్ల నంబర్లు కూడా ఇవ్వలేదని చెప్పారు. ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం ఇది దాదాపు గాలి వార్త కేసుగా భావిస్తున్నామని చెప్పడం సంచలనంగా మారింది.

### కర్ణాటక క్లారిటీ..

ఈ కేసులో సహకరించేందుకు సిద్ధమేనని, లేదంటే దర్యాప్తును తమకే అప్పగించినా చేపడతామని కర్ణాటక స్పష్టం చేసింది. కర్ణాటక హోంమంత్రి జి. పరమేశ్వర్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ, మహారాష్ట్ర పోలీసులు సరైన సమాచారం ఇవ్వలేదని, కోరితే పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. మహారాష్ట్రకు వెళ్లిన కర్ణాటక పోలీసులకు అక్కడి అధికారులు సహకరించలేదన్న ఆరోపణలు ఈ వ్యవహారాన్ని మరింత ఉద్రిక్తం చేశాయి.

### పొలిటికల్ ఫ్లేవర్ యాడ్..

ఇంతలో ఈ దారిదోపిడీ కేసు రాజకీయ రంగు పులుముకుంది. రానున్న ఎన్నికల కోసం ఈ సొమ్మును కాంగ్రెస్ నేతలే తరలిస్తున్నారని బీజేపీ ఆరోపించడంతో రాజకీయ వేడి రాజుకుంది. దీనిపై కర్ణాటక మంత్రులు ప్రియాంక్ ఖర్గే, సతీశ్ జార్కిహొళి తీవ్రంగా స్పందిస్తూ, ఈ కేసు సమాచారాన్ని బయట పెట్టిందే మహారాష్ట్ర పోలీసులు అని గుర్తు చేశారు. మహారాష్ట్ర, గోవాల్లో భాజపా ప్రభుత్వాలే ఉన్నాయని, అరెస్టైన వారిలో కొందరు గుజరాత్‌కు చెందినవారని వారు ప్రస్తావించారు.

# ట్రంప్ మాటను కాదన్నందుకు.. భారీగా దెబ్బ పడింది!!



ఇష్టానుసారంగా విధిస్తోన్న టారిఫ్‌లతో భారత్ సహా అన్ని దేశాలనూ బెంబేలెత్తిస్తోన్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. రష్యాను బద్ధశత్రువుగా పరిగణిస్తోన్నారు. ఆ దేశంతో వ్యాపార, వాణిజ్య సంబంధాలు పెట్టుకున్న.. ప్రత్యేకించి క్రూడాయిల్ కొనుగోలు చేస్తోన్న దేశాలన్నింటిపైనా విరుచుకుపడుతున్నారు. కొరడా ఝుళిపిస్తోన్నారు. ఈ క్రమంలో భారత్ పై ఇప్పటికే ఎకాఎకిన 50 శాతం అదనపు టారిఫ్‌లను విధించారు డొనాల్డ్ ట్రంప్. తాజాగా ట్రంప్ టారిఫ్ కు మరో దేశం బలి అయింది. దక్షిణ కొరియా దిగుమతులపై టారిఫ్ భారాన్ని పెంచారు. ఇప్పటివరకు వసూలు చేస్తోన్న టారిఫ్ ను 15 నుండి 25 శాతానికి పెంచారు. గత ఏడాది కుదిరిన వాణిజ్య ఒప్పందం లెజిస్లేచర్ ఆమోదం పొందకపోవడమే ఈ నిర్ణయానికి కారణమని అన్నారు. దక్షిణ కొరియా నుంచి దిగుమతి చేసుకునే ఆటోమొబైల్స్, కలప, ఫార్మాస్యూటికల్స్‌తో పాటు ఇతర వస్తువులకు వర్తిస్తుంది.

ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. కొరియా పార్లమెంట్ తమ చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందాన్ని ఆమోదించలేదని, అందకే టారిఫ్ పెంచాల్సి వచ్చిందని అన్నారు. ఈ ఒప్పందాలను తిరస్కరించే విశేషాధికారం ఆ దేశ పార్లమెంట్‌కు ఉందని పేర్కొన్నారు. దీనికి ప్రతిస్పందనగా ఆ దేశం నుంచి దిగుమతి చేసుకునే ఆటోలు, కలప, ఫార్మా, ఇతర అన్ని రెసిప్రోకల్ టారిఫ్ ను 15 శాతం నుండి 25 శాతానికి పెంచుతున్నానని చెప్పారు.

అమెరికా టాప్ 10 వాణిజ్య భాగస్వామ్యుల్లో ఒకటి.. దక్షిణ కొరియా. అమెరికా కంపెనీలు, వినియోగదారులు ప్రతి సంవత్సరం ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్ నుండి ఫార్మాస్యూటికల్స్, కలప వరకు సుమారు 150 బిలియన్ల డాలర్ల విలువైన కొరియన్ వస్తువులను దిగుమతి చేసుకుంటారు. ఈ వాణిజ్య ఒప్పందాన్ని ట్రంప్ జూలైలో సౌత్ కొరియా అధ్యక్షుడితో ప్రకటించినప్పటికీ చర్చలు కొలిక్కి రాలేదు. నెలల తరబడి సాగాయి. చివరికి ట్రంప్ ఆసియా పర్యటనలో భాగంగా దక్షిణ కొరియాను సందర్శించినప్పుడు దీన్ని ఖరారు చేశారు.

వాస్తవ దర్పణం
తెలుగు దిన పత్రిక
www.vasthavadarpanam.com
బుధవారం 28.01.2026





# ఈ ఏడాది మిల్కీ బ్యూటీకి కలిసొచ్చేనా

మిల్కీ బ్యూటీ తమన్నా గత కొంతకాలంగా సరైన అవకాశం లభించక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా స్పెషల్ సాంగ్ లు చేస్తూ వాటికే పరిమితం అయిపోతుందేమో అనే అనుమానాలు కూడా వ్యక్తం అయ్యేలా చేసింది .ఇక ఇప్పుడు తాజాగా తన రూట్ మార్చుకుంది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే ఒక్కో అడుగు వేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ మళ్లీ తిరిగి తన పూర్వ వైభవాన్ని దక్కించుకునే ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే తాజాగా కోలీవుడ్ లో సుందర్ సి దర్శకత్వంలో విశాల్ హీరోగా వస్తున్న 'పురుషన్' అనే సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని తెలుగులో 'మొగుడు' అంటూ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా నుండి విడుదల చేసిన టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అయితే ఇప్పుడు సౌత్ లోనే కాకుండా నార్త్ లో కూడా ఏకంగా ఇద్దరు స్టార్ హీరోల చిత్రంలో అవకాశం దక్కించుకున్నట్లు సమాచారం. తాజాగా బాలీవుడ్ మీడియా కథనాల నుండి వెలువడుతున్న సమాచారం ప్రకారం.. ప్రముఖ బాలీవుడ్ స్టార్ హీరోలైన సంజయ్ దత్, అజయ్ దేవగన్ కాంబినేషన్లో వస్తున్న 'రేంజర్' అనే సినిమాలో తమన్నా అవకాశం దక్కించుకుంది. ఈ సినిమా పూర్తిస్థాయి యాక్షన్ ఎంటర్టైనర్ గా హై వోల్టేజ్ సన్నివేశాలతో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని దర్శకుడు లవ్ రంజన్ నిర్మిస్తున్నారు. తమన్న పాత్ర శక్తివంతంగా అటు నటనకు ప్రాధాన్యత ఉండే పాత్ర కావడంతో ఈ సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి. యాక్షన్ ఓరియంటెడ్ మూవీ గా వస్తున్న ఈ చిత్రంలో స్టార్ తారాగణం భాగమవుతుండడంతో రేంజర్ ఇప్పటికే అందరి దృష్టిని ఆకట్టుకుంది. మరి ఇలాంటిలో సినిమాలో అవకాశం దక్కించుకోవడంతో తమన్నా తిరిగి పూర్వ వైభవాన్ని అందుకుంటుందా అనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోయిన్గా ఇండస్ట్రీని ఒక ఊపు ఊపిన ఈమె.. ఇప్పుడు మళ్లీ ఆ స్టార్ స్టేటస్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తోంది. మరి ఈ సినిమాతో తమన్నా తన పూర్వ వైభవాన్ని తిరిగి దక్కించుకుంటుందో లేదో చూడాలి. తమన్నా విషయానికి వస్తే.. 2005లో చాంద్ షా రోషన్ చెహ్రా సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. అయితే ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఆ తర్వాత కొన్ని ఆల్బమ్ సాంగ్స్ లో కనిపించిన ఈమె.. 2006లో శ్రీ అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. అదే ఏడాది కేడీ సినిమాతో తమిళ సినీ రంగంలోకి కూడా అడుగుపెట్టింది. 2007లో వచ్చిన హ్యాపీడేస్ చిత్రంతో తన కెరీర్ లో మళ్లీ వెనుతిరిగి చూసుకోలేదు.. అలా వరుసగా రామ్ చరణ్, అల్లు అర్జున్ , ప్రభాస్ , ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో జతకట్టి స్టార్ హీరోయిన్గా పేరు దక్కించుకుంది. అంతేకాదు ఒకానొక సమయంలో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకున్న హీరోయిన్గా కూడా గుర్తింపు దక్కించుకుంది. అయితే ఈ మధ్యకాలంలో స్పెషల్ సాంగ్ లలో అలరిస్తున్న తమన్న మళ్లీ హీరోయిన్గా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యింది.

Printed and Published by Editor MD ZAKRIA, on behalf of QSS PUBLICATION(Owner: Abdul Sattar), Printed at New Bharath Printers, Main Road, Ramanthapur, Hyderabad-13. Published at Indira Nagar, Ramanthapur, Hyderabad-500013. RNI NO : APTEL/2013/54511.